# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౯.
సంచిక ౩౯.

కాకినాడ:—శనివారము, సెప్టెంబరు, ౧౭, ౧౯౨౧. 17/9/21

చందా సం|| రు ౩.
విడిసంచిక అ ౧.

## ఓమ్.

నీవు భావ సంపత్తిని అనుగ్రహింప వలెను. భావను దయచేయ వలెను. అపుడే నేను ప్రార్థన చేయ గల్గుదును, ఉపన్యసింప గల్గుదును; గానము చేయ గల్గుదును; ఉపదేశము సలుప గల్గుదును; ఉపాసన యందు ప్రవేశింప గల్గుదును. నా సమస్తమును నీవే. ఈ యభిప్రాయమును నేను సర్వదా కల్గియుందును గాక! నీవు సర్వత్ర నున్నావను జ్ఞానము నే నెప్పుడును మరవకుందును గాక! నీవు నా సేవను కోరుచున్నావు. నీవు నా ప్రభువు. నేను నీ భృత్యుడను. ఈ భావము సర్వ కార్యాచరణమునకు నన్ను ప్రేరేపించును గాక! నీవు మంగళమయుడవు, పరమ జనకుడవు. ఈ సంగతిని మనస్సున నెంచి జీవితము నందలి సకల కఠోరావస్థలను, సమస్త విపత్తులను, రోగములను, శోకములను, పరాజయములను, నిరాశలను నేను అనుభవించెదను గాక! పయికి కీడుగా గనుపించుచు యథార్థమున మేలునే చేయునట్టి నిష్ఠుర సమయములందు, నా హృదయమున విశ్వాసమును నిర్భర శీలత్వమును అతిశయిల్లుగాక! నా సకల సందేహములను నీవు విచ్ఛిన్నము చేయుము. నా క్షేమమునే నా యభివృద్ధినే కోరుచుండెడు క్షుద్రమైన వ్యక్తిగత జీవనమును వదలి సమస్త సంఘముయొక్క శ్రేయస్సును గోరెడు సాంఘిక జీవనమునందు నూతన జన్మ మెత్తుదును గాక!

పా. న.

---

## నాకు ప్రియుడు.

—:-o-:—

ఎవనిచే జనులకు భయము చేకూరదో
ఎవడు జనులను జూచి భయమును జెందడో
ఎవనికి సంతోష భయ రోషములయందు
కలత వాటిల్లదో అతడే నిజమయిన
శుద్ధ చరిత్రుండును విజితేంద్రియుండునై
ఆశాపాశల నుడిగి తగులంబు దక్కుచు
వ్యథల బోనడుచుచు కామ్య కర్మంబులను
క్రమముగా వదలుచు నాకు ప్రియు డగుచును
నను జేరుచుండును సంతోషమున్ను వీడి
ద్వేషంబు మానియు దుఃఖంబు లేకయు
కోరికలు లేకయు శుభాశుభంబులను
నెప్పుడును జిక్కకయు మిత్రులను శత్రువుల
సమబుద్ధి చూచుచు మానావమానముల
సుఖదుఃఖముల యందు శీతోష్ణముల యందు
సమముగనె వర్తిలుచు సంగవర్జితు డగుచు
దూషణ భూషణల సరకు జేయక నుండి
మౌనమును ధరియించి మది తృప్తిని వహించి
లభ్యమగు దానినే సంతోషముగ గొనుచు
ఆలయ హీనుడై స్థిరమది తోడుత
నను గొల్చువాడె పో నా భక్తవరుడు.

Adopted from the Bhagavadgita XII—(13-19)

ఇ. సు. కృ.

# సహజభక్తి.

—:o:—

లోకమునందు గల్గెడు వివశత్వమును మనమున్నపుడు గల్గెడు ఈ జేష్టలను భక్తియొక్క చిహ్నములుగా కొందరిచే భావింపబడుచున్నవి. నేత్రముల నుండి జల జల నీరు కారినది, మైమఱచి గంతులు వేయనిది, యథార్థమైన భక్తి యట్టివట్టు తలంచుటకు వీలులేదని వారు తలంచుచున్నారు. సకల వ్యాపారములను, సమస్త చింతలను, సర్వ సంబంధములను మఱచిపోవునట్లు ఈశ్వర చింతా నిమగ్నులము కావలెనని ఎవ్వరిని భక్తుడనుటకు వలనుపడదని యెంచుచున్నారు. అఖిల ప్రపంచమును విడిచి భగవధ్యానమునందు మగ్నులయిన భక్తులను, యోగులను లేకపోలేదు. కాని యిట్టి వివశత్వమును ఈ జేష్టలను మనుజుల స్వభావమును బట్టియుండును. కొందఱికి క్షిప్త స్థితి సులభముగా లభించును. మఱికొందఱికి కొంత కావలయునన్నను లభింపజాలదు. కాని యీ అసాధారణావస్థను బట్టి భక్తిని నిర్ణయించుటకు వీలులేదు. కొందఱు సంగీతమున్న చెవులు మూసికొందురు. మఱి కొందఱికి సంగీతమున్న మిక్కుట కలిగించును. ఇది కేవలము స్వభావమునందు గల భేదము. సంగీతమునందభిరుచి లేని కారణముచే మన మెవ్వరిని పాపిని గా శిక్షాపాత్రుని గా నెంచజాలము. అ చందమున నే ఈ జేష్టలను పొందజాలని కారణముచే నెవ్వానిని భక్తిహీనునిగా గణింపరాదు. యథార్థమైన భక్తి దేహపారవశ్యతయందు గాని చిత్తోద్రేకమునందు గాని లేదు. భక్తి యేకొలది మందికో లభ్యమగునది గాక సకల జనులకును సాధ్యమగునదియు యున్నది. భక్తిని పొందుటకు నెల్లవారికిని అర్హతగలదు. ప్రపంచమునందు నానావిధములైన కష్టములను, సుఖములను, దుఃఖములను, సంతోషములను అనుభవించెడు నెల్ల స్త్రీ పురుషులకును లభ్యమగునది భక్తి.

మనము అనుదినమును పొందెడు సౌఖ్యసందోహమునకై మన హృదయము కృతజ్ఞతా పూర్ణమైనపుడు సుఖప్రదాతయగు పరమేశ్వరుని యందు భక్తిని కనబఱచుచున్నాము. దుస్సహ దుఃఖములను నోర్పుతో భరించునపుడెల్ల సర్వజ్ఞుడయిన పరబ్రహ్మమునందు విశ్వాసమును కనబఱచుచున్నాము. స్వార్థమును విడనాడి ధర్మముకొఱకై కష్టముల సహించినపుడెల్ల ప్రేమస్వరూపుడగు భగవంతునియందు నమ్మకమును చూపుచున్నాము. విధాయక కృత్యమును శ్రద్ధతో నిర్వహించినపుడెల్ల ధర్మవిధాతయగు ఈశ్వరునియందు శ్రద్ధను ప్రకటించుచున్నాము. ఇవ్విధమున సహజమైన భక్తి యెల్లరికిని సుసాధ్యమైనదై యున్నది. అసాధారణ భక్త్యావేశము తమకు లేదని చింతింపక యీ సహజ భక్తిని సాధించుటకు సర్వజనులును యత్నించెదరు గాక!

పా. న.

# మన పరమావధి.

—:o:—

సర్వమానవ హృదయములందు వెంపొందుచున్న విద్యుత్తే యాత్మ. దానికి సంచలనములేదు. నిత్యమైనది. విపరీతసాంప్రదాయము అందు తోచవు. గుణ విమర్శనములచే బట్టి చూడగా దాని యున్నత స్థితి దేటపడును.

స్వభావసుందరమైన జగము సర్వతోముఖ కాంతిచే సముద్దీపితమై యున్నది. శాసనము లుగ్రములైనను యా శాసనకౌశలము బట్టి సంతోషము మనకు గల్గుచుండును. ఆయనంతుని విశాలవక్షస్థలమందు సౌమనస్య తోయములను నదీవారము ఘాతాత్ములను విరిసియుండు టెంత శోచనీయము?

విశ్వవిధాత ప్రేమ రాజ్యమును మన స్వాధీనము చేసినవాడు మనతో యొడబడియుండెను. మనము పల్లవితాత్ములమై యా విశ్వసుందరుని సుందరధ్వనులతో ఋషీశ్వరుల యట్లు గానము జేయుచుంటిమి. నేటికి మన కేల లేనిపోని కృతఘ్నత?

రాజవైభవముల దృష్టిపడు రాజుల శాసనములే మనకు పరమావధి గాదు. పార్లమెంటులు విశ్వపరిపాలనమును బూటకముగ గావించుచుండుట లేదు. సర్వతోముఖ నైతిక నిబంధనలను మనము నేర్చుకొనవలెను.

ప్రబల వ్యాప్తిగల మనుష్యుల యధికారిక శాసనములు తాత్కాలిక శాసనములు గానుండవచ్చును. సత్య తత్పరతయందే మన్నుల్లమై సత్య సూత్రములను మాత్రమే మన మాచరింపవలెను.

జాతి స్తంభముల మీద చెక్కబడియుండునవి ధర్మనిబంధనలు గానుండ వచ్చును. సృష్టి కౌశలమునందు గిమిడియున్నవి మానవ ప్రకృతిని తప్పకగును. మనోజ్ఞ నిర్మలయముతో నాకాశ్వాసనతని చంద తరణ భాసనాకారమును భూమి యొక్కయు, చంద్రుని యొక్కయు పర్యటనములందు విభాసించుచున్నది గదా!

వే. వెం.

# మన శరణ్యము.

—:o($):o:—

తండ్రి యొక్కఁడె పూర్వము ధరణి నుండె
కలిగె పిమ్మట సృష్టి లోకంబు నదియె
యయ్యె దానిలో పుట్టుక యయ్యె వారు
విశ్వమని పేరు దానికి విబుధులిడిరి.

తండ్రి యద్భుతశక్తి యీ ధరణియందు
నిండి యున్నది యది లేని నెలవు లేదు
పక్షి భుతములు నాశ్చర్య ప్రదము లయ్యె
గంధవాహుండు సందేశ కారుండయ్యె.

కొనువారు, ఇంద్రియముల తృప్తికొరకు దేవాలయములనె దుర్నీతికి నిలయములుగ మార్చువారు దేశమున నిండి యున్నారు. ఇది మనము బాగుగ గుర్తింపవలసిన విషయము. ఇది విస్మరించి ధర్మము, ధర్మమని పట్టి యావేశము జెందుట వలన కలుగబోవు నది యేమియు లేదు. ధర్మాచరణ మెంత కఠినమొ, మన ఋషులు ఈ తీరున చెప్పిరి.

> ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరా న్నిబోధత।
> క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్
> కవయో వదంతి।

(లోకులార! లెండు. అజ్ఞాన నిద్రనుండి మేలుకొనుడు. బ్రహ్మనిష్ఠులైన గురు వర్యులను పొంది బ్రహ్మమును తెలిసికొనుడు. ధర్మమార్గము క్షురకుని సానపెట్టిన కత్తి ఎట్లు పొందనలవి కానిదో అట్లు పొంద నలవి కానిది.)

ధర్మపదము సామాన్యముగనె యంత సుగ్గమమయి యుండ, అది ధనాశాగ్రస్తులకు, స్వార్థపరాయణులకు, విషయ లోలురకు, ఇక నెంత కష్టసాధ్యమొ వేరుగ జెప్పనక్కర లేదు. ధర్మము పేరిట అధర్మ కార్యములను చేయుట కిది వరకె పూర్తిగ నలవాటు పడియున్నాము. అట్టి మోసమున మనము తిరిగి పడిపోవచ్చును. అతి జాగ్రత్తతో మెలగవలసి యున్నారము. ధర్మాధర్మవిచక్షణ చర్చలచే సాధ్యము గాదు. మన యాత్మలకు దర్శనశక్తి గలదు. ఈశ్వరుడు తేజోస్వరూపుడై మన యెదుట ప్రకాశించును. ముకిళించుకొనిన మన యాత్మలను ఆయనయె వికసింప జేయును. అంధులమై ధర్మ నిరూపణమునకు గడంగుట హాస్యాస్పదము. ఆత్మ చక్షువులను తెరచినపుడె మనము ధర్మమును గుర్తింపగలుగుదుము. ఆత్మలను మేల్కొలుపుటకు మనమేమి చేయవలయును? ఈశ్వర నామమును వినవలయును; ఈశ్వర నామమును గానము చేయవలయును. భగవానుని పేరు ఏ కొంచెముగ నైన చెవిలో పడినను, ప్రబోధము కలుగును. భాగవతములో చెప్పబడిన యీ మహోపదేశము,

> మ॥ “ఒకమా రెవ్వని పేరు కర్ణములలో నొయ్యారమై సోకినన్
> సకలాఘంబులు పల్లటిల్లి తొలగున్ సంభ్రాంతితో నట్టి స
> త్పుకరున్ మంగళ తీర్థపాదు హరి విష్ణున్ దేవ దేవేశు న
> త్యకలంకస్థితిఁ గొల్చు భక్తులకు లే దడ్డంబు ధాత్రీస్థలిన్.”

మనము మరవజనదు. ఈశ్వరనామ సంకీర్తనము ధర్మ జీవనమునకు పరమ సాధనము. అదియవలంబించిననె గాని ధర్మమార్గమున నొక యడుగైనను పెట్టజాలము.

---

భరతవర్షమున వృత్తులు:—

నేడు భరతవర్షమున స్త్రీలకు వివాహము, పురుషులకు దొరతనమువారి కొలువు గౌరవప్రదములయిన వృత్తులుగ పరిగణింప బడుచున్నవి. భర్తను సేవించి యాతని డాసంగునది మహా భాగ్యముగ స్వీకరించి స్త్రీ సంతోషించుచున్నది. దొరతనమునకు కొలువు సలిపి తన్మూలమున లభించు భత్యము గొప్ప కట్నముగ గైకొని పురుషుడు మురియుచున్నాడు. స్వతంత్రముగ జీవించుటకు తోడ్పడు అన్యవృత్తులు నీచములని తలంచుచు, వాని దరికె పోకుండుటకు మన విద్యాధికు లలవడిరి. దొరతనము వారు ఉద్యోగములు ఎందరి కియ్యగలరు? కేవలము ఆ యుద్యోగములు నిర్వహింపబడు చుండిన, దేశమునకు వలసిన అక్కరలన్నియు తీరగలవా? ప్రభుత్వోద్యోగులు సహితము అవి పరమార్థ సాధకములని, వాని కంటె నుత్కృష్టమైన వృత్తులు లేవని తలంపగూడదు. మత విషయమున పాటుబడువారు, పారిశ్రామిక వృత్తులందు కృషి సలుపువారు, సేద్యము చేయువారు దేశ సౌభాగ్యమునకు, ఔన్నత్యమునకు చాల యావశ్యకము. దేశీయులు దొరతనమువారి యుద్యోగములకై పెనగులాడుచు విరోధముల కొనుకొనుట శోచనీయము. దొరతనము వారి కొలువు మరిగి బ్రహ్మనిష్ఠను విడిచి బ్రాహ్మణులు భ్రష్టులయిరి. తమకు ప్రత్యేకావకాశములు కల్పింపబడుటచే నిక బ్రాహ్మణేతరులు ఉద్యోగములకై ఒకరిపై నొకరు పోటీగా నిలచుచు తమ తమ వృత్తుల విసర్జించి దేశ దారిద్ర్యమునకు మరింత దారి దీయ గలరు. నేత, నూలువడుకుట, వ్యవసాయము, ఇతర వృత్తులు దొరతనపు కొలువు పాటి చేయవను భ్రమ దేశీయుల మనస్సునుండి తొలగును గాక! దేశము సర్వవృత్తులతో శోభిల్లి వర్ధిల్లును గాక!

---

కీర్తిశేషులయిన దేవగుప్తం శేషాచలపతిరావుగారు:—

ఈ నెల ౭ న తేదిని దేశాభిమాని పత్రికాసంపాదకులగు దేవగుప్తం శేషాచలపతిరావుగారు మరణించిరని వినుటకు విచారించుచున్నాము. వారు దేశాభిమాని పత్రికను చాల కాలమునుండి నడపుచు తమ యోపిన కొలది దేశసేవను సలిపిరి; సంఘ సంస్కారణమునకు ప్రోత్సాహము నొసంగిరి. వితంతూద్వాహము చేసికొని తమ సంస్కారణాభిమానమును కార్యరూపము నొందించిరి

---

అగ్నిపుల్లల పరిశ్రమ:—

వి. ఎన్. శర్మగారు బి. టి ఎన్, ఎస్. ఆంధ్రపత్రికలో నిట్లు వ్రాయుచున్నారు.

అగ్నిపుల్లల పరిశ్రమ మన దేశమున పెంపొందుటకు పాటుపడుచున్న శాస్త్రజ్ఞుల ప్రయత్నములలో చాలవరకు కొనసాగిన వనియె చెప్పవచ్చును. ఈ విషయమును గురించి ప్రొఫెసరు ఎం జి. కాళేగారు ఇండస్ట్రి పత్రికకు వ్రాయుచు అగ్గిపెట్టెల యంత్రాలయము మన దేశమునకు కావలసి నన్ని అగ్గిపెట్టెలను సప్లయి చేయుటకుగాను వీలున్నదనియు, సూచించుచున్నారు. మధ్య పరగణాలలోని చాందా జిల్లాకు దక్షిణ భాగమున నున్న అడవిలో అగ్గిపెట్టెలు చేయుటకు పనికివచ్చు కర్రసామాను ఎంత కావలయునన్న అంత దొరక గలదట. గోదావరినది ఈ అరణ్యములలో గుండను పారుచున్నది. అందువలన ఈ పరిశ్రమ నభివృద్ధి చేయుటకు పూనుకొనువారి కిది మంచి తరుణము. ఈ నదిలోగుండ సరకును, రాజమండ్రికి పడవలమీద తీసికొని రావచ్చును. బండ్లకూలి మొదలగు వ్యయము లన్నియు తగ్గును, రాజమండ్రి పెద్ద రైలుస్టేటను కావున అచ్చట గొప్ప కర్మాగారమును స్థాపించి అగ్గిపుల్లలను తయారు చేయవచ్చును. మన దేశము లోని ఇతర ప్రాంతములకు అయోమార్గముల ద్వారా సులభ కాలమున ఎగుమతి చేయవచ్చునని ఈ శాస్త్రజ్ఞుని అభిప్రాయము.

## లేఖలు.

### గొప్ప విరాళము.

ఆంధ్రనాటక సమాజము ప్రొప్రయిటరు వెలగల వెంకట రెడ్డిగారు 'ఆంధ్రదేశమునుండి ప్రయాస కోర్చి ఆంధ్రనాటక సమాజమును సమకూర్చి ౭ మాసముల క్రిందట రంగూను పట్టణమునకు వచ్చి అచట ఆంధ్ర దేశీయులకే గాక, అన్యదేశీయులకు గూడ మనోల్లాసము గలుగునట్లు నాటకములు ప్రదర్శింపుచుండిరి. సదరు ప్రదర్శనములు చూచి వచ్చిన యీ పురజనుల కోరికపైన ౧౦ రోజులు క్రిందట మా సిరియం పట్టణమునకు వారు నాటక సమాజముతో వచ్చి కొన్ని నాటకములు ప్రదర్శింపుచుండగా నూతనముగా నెలకొల్పబడిన భారతవర్ష పాఠశాలకున్ను భారతవర్ష గ్రంథాలయము నకున్ను తగు సహాయములు చేయుమని మేము కోరగా, గయోపాఖ్యానము, సత్యహరిశ్చంద్ర నాటకములు ప్రదర్శించి అందుల రాబడినుండి నాలుగువందల రూపాయలు విరాళముగా నొసంగి మా పట్టణమున నుండు ఆంధ్ర సోదరుల యొక్కయు, తదితర భాషాభిమానుల యొక్కయు కృతజ్ఞతకు పాత్రులై వీరికి గల దేశభాషాభిమానమునూ, దాతృత్వమునూ వెల్లడించిరి. వీరికి సర్వేశ్వరుడు ఆయురారోగ్య భాగ్యముల నిచ్చి యింకను ఇట్టి సత్కార్యములకు తోడ్పడ జేయునని నమ్ముచున్నాము.

బోడ చట్టెయ్య, కార్యదర్శి.

సిరియాం, బర్మా, భారతవర్ష గ్రంథాలయము.

---

విశ్వబ్రాహ్మణ కులోద్ధారణ సభ, మహేంద్రవాడ:-

ది 24 జూలై 1921 వ తేది పగలు 11 గంటలు మొదలు 5 గంటలు వరకు శ్రీ కాకినాడ వీరభద్రస్వామిగారి అధ్యక్షత క్రింద మహా జయప్రదముగా జరుపబడినది. ఈ సభకు సుమారు ౬౦౦ మంది విచ్చేసిరి. చుట్టుపట్టుల గ్రామాదులలో నుండు భూమంచిరెడ్లు, కమ్మవారు దాదాపు 300 మంది సభ నలంకరించిరి. సభ శ్రీ తాడేటి శ్రీశైలముగారి గృహంబు ముందు వేయబడిన పెద్ద పందిలిలో జరుపబడినది.

మొల్లేటి వెంకటరత్నంగారి ఈశ్వర ప్రార్థనతో సభ ప్రారంభమై ఆహ్వాన సంఘాధ్యక్షులగు దేవాదుల సత్యన్నారయణ మూర్తిగారు స్వాగత మిచ్చిన మీదట సభాధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసము మృదు మధురంబుగా నిచ్చి సభ్యుల నానందపరచిరి. పిమ్మట నాలుగు తీర్మానము లుపాదింపబడెను.

౧ సంఘమతాభివృద్ధిని గూర్చి: ఉపపాదకులు దార్ల కొండాచార్యులుగారు. బలపరచిన వారు: తాడి రామన్న వర్మగారు.

౨ శిల్పాది కళలను గూర్చి: ఉపపాదకులు దార్ల కొండాచార్యులుగారు. అధ్యక్ష పీఠమునుండి అంగీకరింప బడెను.

3 "వేదపాఠశాలాభి వృద్ధిని గూర్చి": కానూరి గురుమూర్తి గారు ఉపపాదకులు.

౪ స్వకుల పత్రికయగు "పంచానన" ప్రోత్సాహమును గూర్చి: దేవాదుల సత్యనారాయణ మూర్తి గారు ఉపపాదకులు. మొల్లేటి వెంకటరత్నంగారు బలపరచిన వారు.

పిమ్మట అగ్రాసనాధిపతిగారు అంత్యోపన్యాస మిచ్చిన మీదట కార్యదర్శి సభా వందనములతో సభ ముగిసెను.

మొల్లేటి వెంకటరత్నం.

నాదు హృదయము దుఃఖము నందు మునిగి
వెఱచుచున్నది యీ వేళ విభునిఁ జూడ
పాపములఁ జేసి తక్కుట! బాల్యమున నె
చండశాసనుఁ డెట్లెట్లు శాస్తి జేయు?
ఏమి చేసిన యోర్చెద యిట్టి స్థితిలో
బదులు చెప్పను నాయన పలుకులకు వి
నిర్మలాత్ముఁడై తాను కూర్మి జూపి
యభయ మొసగును శరణని యడుగ నాకు
సఖులు దరిచేరి మాటల శాంతి గూర్ప
లేరు చుట్టాలు బోధింప లేరు నాకు
జనని జనకులు మిక్కిలి చనవి తోడ
పల్కి తీర్తురె ఘనమైన పాప భయము?
తండ్రి! చూపుము కరుణను దనయు మీద
దిక్కు చూపెడి వారలు తెలియ రైరి
తగిన నీతులు బోధించి ధర్మమార్గ
సరణిఁ బోవఁగఁ జేయుము పరమ పురుష!

వే. వెం.

---

## "ముక్కాలి పీట"

శిరవూరు భాస్కర నరసింహరాజుగారు ఆంధ్రవాణియం దిట్లు వ్రాసిరి:—

కొన్ని నెలల క్రిందట ధర్మసాధనీ పత్రికలో „ మృతులయిన వారితో సంభాషణ '' అను శీర్షిక క్రింద సంపాదకీయ వ్యాసమును అట్లు జరుపబడిన సంభాషణ రూప ప్రశ్నోత్తరములును దిలకించి అద్దానిని పరీక్షించదలచి కొన్ని ప్రయత్నములు చేయగా మృతజీవులు వచ్చుటయే గాక, ముక్తులు కూడా మా ఆహ్వాన మంగీకరించి దయచేసినారు. జీవించియున్న వారిని ఆహ్వానించినను వారుకూడా వచ్చుచున్నారు. ముక్తులు అనగా జగద్గురు ఆది శంకరాచార్యుల వారు, వ్యాసులవారు, రామకృష్ణ పరమహంసస్వామి, వివేకానందస్వామి, నిశ్చలదాస యోగీంద్రులు మొదలగువారు కూడ దయచేయుచున్నారు. దీనిని బట్టి చూడ సదరు బల్లమీద యిట్లు చలన మొందజేసిన శక్తి యెద్దియో మన ప్రశ్నలకు కదలిక రూపమున జబాబిచ్చుశక్తి యెద్దియో బుద్ధిమంలూహించి యిదమిద్ధమని తెలుప బ్రార్థితులు. తన యందున్న ఆత్మశక్తియే హస్తముల ద్వారా విద్యుత్ప్రవాహ రూపమున బల్లను కంపింపజేసి, తన సంకల్పానుగుణ్యముగ జవాబు యిచ్చుచున్నదని యూహించుచున్నాడను. సహేతుకముగా విశేష మెద్దియో దెల్పినచో అభిప్రాయమును మార్చుకొనెనుద.

---

## సమాచారము.

కెయిజరు హాలండునుండి తప్పించుకొని వాయు విమానము ద్వారా జర్మని చేరినట్లు పుకారు పడినది. రూఢి వార్త రాలేదు. కెయిజరును చక్రవర్తిగ ప్రతిష్ఠించుటకు జర్మనిలో కొందరు ప్రయత్నించుచున్నారట.

సామ్రాజ్య పార్లమెంబరీ సంఘ సభ్యులను త్వరలో మన దేశమునకు దొరతనము వారు ఆహ్వానించెదరు. అందునకగు వ్యయమునకై ఒక లక్ష రూపాయలు గ్రాంటు చేయబడెను.

మలబారులో మార్షల్ లా ప్రవేశపెట్టబడినది. నాయకులు పట్టుకొనబడుచున్నారు. అల్లరులకు కారకులని వందలకొలది జనులు శిక్షింపబడుచున్నారు. మలబారు కలెక్టరుగారి తెలివి తక్కువ దౌర్జన్య కృత్యములె మాప్లాల తిరుగుబాటునకు కారణమని టంగుటూరి ప్రకాశంపంతులు టి. వి. వెంకటరామయ్యగార్లు స్వయముగ అక్కడికి వెళ్ళి విచారించి తెలుపుచున్నారు.

ఇంగ్లాండు నుండి జపానుకు త్వరలో అయోమార్గము నిర్మించుటకు, ఇంగ్లాండు ఫ్రెంచి దేశములకు నడుమ నున్న జలసంధికి అడ్డముగా ప్రయాణమున కనుకూలించు తూము వేయుటకు, నానా రాజ్యముల వాణిజ్య సంఘము వారిటీవల తీర్మానించుకొనిరి. జపాను కూడ సమ్మతించినది.

గాంధిమహాత్ముడు మహమ్మదాలి మొదలగు నాయకులు కలకత్తానుండి వచ్చుచుండగా, వాల్తేరు స్టేషనులో మహమ్మదాలి గారిని దొరతనమువారు ౧౪ తేదిన అరెస్టు చేసిరి. అప్పుడు వారితో వారిభార్యయు తల్లియు కూడ ప్రయాణము చేయుచుండిరి. గాంధిమహాత్ముడు సుమారు వారము దినములు కలకత్తాలో విదేశ వస్త్ర విసర్జనమునకు, స్వదేశవస్త్ర ధారణమునకు జనులను పురికొల్పి అచ్చటినుండి ౧౫ వ తేదిని చెన్నపురి చేరిరి. మహమ్మదాలీగారి భార్య బహిరంగ సభలందు ఉపన్యసించుటకు మొదలిడిరి.

కలకత్తా మార్వాడి వర్తకులు విదేశవస్త్రములు తెప్పించమాని ౬ వ తేదిని తీర్మానించుకొనిరి.

కలకత్తాలో కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘము ఇటీవల సమావేశమైనప్పుడు పల్నాడు మొదలగు చోట్ల నున్న జనులు పుల్లరి సందర్భమున శాసన ధిక్కారము చేయుటకు ఆ ప్రాంతముల శాంత్యావరణము కలదేమొ విచారించి వలసిన యుత్తరము వొసంగుటకు గాంధి మహాత్ముడు నియోగింపబడెను.

తురుష్క జాతీయ వాదులకు ప్రధాన పట్టణమైన అంగోరా గ్రీకుల వశమయి నటుల తెలియుచున్నది.

ఉన్నవ లక్ష్మీ భాయమ్మ వెంకమాంబ గార్లు, గంపలగూడెం జమీందారు గారు, చెరుకువాడ నరసింహముగారు మొదలగు వారు రెండు మూడు రోజులనుండి నాన్ కో ఆపరేషన్ సభలు కాకినాడలో జరపుచున్నారు. నేడు ఆంటి నాన్ కో ఆపరేషన్ సభ దివాన్ బహద్దరు ఆర్. వెంకటరత్నం నాయుడుగారి అధ్యక్షత క్రింద జరుగనున్నది. దానికి మంత్రులు, పిఠాపురం రాజాగారు వత్తురని ప్రకటింపబడెను. నాన్ కో ఆపరేషన్ సభ కూడ నేడు జరగును.

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, సెప్టెంబరు, ౧౭, ౧౯౨౧.

విజ్ఞప్తి:—ధర్మసాధనికి చందాదారులుగ నుండగలరని తమకు తోచిన వారి విలాసముల తెలుప పత్రికాభిమానులెల్లరు ప్రార్థితులు. ధ. సం.


## ఈశ్వర నామము.

——:-o-:——

అలెగ్జాండరు అమిత పరాక్రమశాలి; అద్భుత పరిపాలనా సామర్థ్యము గలవాడు. అనేక రాజుల జయించెను. నానా దేశముల వశపరచుకొనెను. భరత వర్షమును సహితము పాలించెను. మహా ఘనుడని ప్రఖ్యాతి గాంచెను. అట్టి వీరుడు, శూరుడు ఒక సమయమున క్రోధావేశుడై స్వల్ప దోషమునకు తన ప్రాణ మిత్రుని సంహరించెను. బలవంతుల నెందరనో లోబరచుకొన గలిగితిని గాని క్రోధమును అణచుకొన జాలక దానికి లొంగి యెంతటి ఘోర పాపము గావించితినని దుఃఖించెను. అందువలన, 'ప్రపంచమంతయు జయించిన వాడు మహా ఘనుడు గాని తన యింద్రియములను జయించినవాడె మహా ఘనులలో ఘనుడు.' అనియు, 'ప్రపంచములో దేనిని జయించుట యయిన సులభముగాని, అంతః శత్రువులను జయించుట మిక్కిలి కష్టము.' అనియు బుద్ధ భగవానులు నుడివిరి. కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము ఈ యారును మనలోని శత్రువులు. మానవులు వీనిని స్వాధీనము చేసికొని నప్పుడె పశుత్వము వీడి దేవత్వము పొందుదురు. మహా రాజ్యము లేలు రారాజులు, దేవత్వము పొందిన సాధు పుంగవుల పాదాక్రాంతులైరి. భక్తుని కుండు శక్తి యెవ్వనికిని లేదు. వారిని పృథ్వియందేదియు అడ్డగింప జాలదు. రాజులకు లేని గౌరవము భక్తులకు సర్వ దేశములందు జూపబడును. మన భరత వర్షమునందు ధర్మ జీవనమునకు ప్రధానస్థాన మీయబడెను. ఋషులు అరణ్యములందు వసించినను వారిని వెదకి సందర్శించి పూజించి వారి యుపదేశముల గ్రహించుట మన పూర్వచక్రవర్తులకు, సామాన్య జనులకు వాడుకయై యుండెను. ధర్మాచరణయె వ్రతము గాగల బ్రాహ్మణులు అగ్రవర్ణముగ మన దేశమున పరిగణింప బడిరి. ధర్మాధిక్యతను గూర్చి, భక్తి ప్రభావమును గూర్చి మన దేశీయులకు నేటికిని బాగుగ దెలియును. ఏదో విధముగ రాజ్యములు సంపాదించుట, కాపాడుకొనుట మన దేశీయులకు రుచింపదు. పాశ్చాత్య జాతులయొక్క స్వార్థ పూరిత పరిపాలనా కౌశలమును శ్రీ రవీంద్రుడు తూలనాడుటలో నాశ్చర్యము లేదు. పాశ్చాత్య దేశ ప్రభుత్వములందలి రాక్షసత్వము గడచిన యిరోపా మహాసంగ్రామము వెల్లడించెనని యాతడుద్ఘోషించెను. దేశ పరిపాలనమే మన దేశీయులకు ఆదర్శము కాజాలదు. పాశ్చాత్యుల వలె స్వపరిపాలనము స్థాపించుకొందమని హెచ్చరించుచు మన రాజకీయ నాయకు లింతవరకు గావించిన యత్నములు జన సామాన్యమును ఆకర్షింపజాలకుండెను. ధర్మమును, భక్తిని గూర్చిన మాటలు రాజకీయాందోళనా పరులచే అసందర్భ ప్రలాపములుగ పరిగణింపబడినంత వరకు ప్రజలు రాజకీయోద్యమమునకు దూరముగ నిలచిరి. మహాత్మా గాంధి రాజకీయ సమస్యను కేవల ధర్మ సమస్యగా మార్చినతోడనే జనులలో గలిగిన యుత్సాహమునకు మేర లేకుండుటను కన్నులార గాంచుచున్నారము. ధర్మ పరాయణులగుటకే మన దేశీయులకు గల ఆకాంక్ష ప్రశంసనీయము.

సాంప్రదాయ వశముగా నెరిగియున్న దగుటచే, ధర్మమనిన మన దేశీయులు ఆసక్తి చూపుచున్నారు గాని, వారు యథార్థముగ నేడు ధర్మమునకు చాల దూరముగ నున్నారు. ప్రపంచ దాస్యము వారి జీవిత లక్షణమయినది. ధనము కొరకు మానము చంపుకొను వారు, అధికారము కొరకు దేశద్రోహులగు వారు, స్వసౌఖ్యము కొరకు కన్న కూతుల యెడ, తోడి దేశీయుల యెడ, దయాదాక్షిణ్యములు తెంచు

## Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము, మంచిరకము ‘సిలెండరు’ వాచీ నిక్కేలు

| | | |
|---|---|---|
| వెండిది 12″ సైజు | రు. | 6-8-0 |
| డిటో 10″ సైజు చిన్నది | | 9-0-0 |
| రాత్రులు చీకటిలో కన్పించు „రేడియమ్” చేతిగడియారము | రు. | 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | „ | 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | „ | 2[illegible]-0-0 |

## చలువ జోళ్లు.

——($)——

| | | |
|---|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. | 6-8-0 |
| డిటో. రెండవ రకము | „ | 5-0-0 |
| డిటో. క్లోరోఫిల్ అద్దములు | „ | 7-0-0 |
| ప్రక్కలను „వల్కనైటు” బిళ్లలును మబ్బురంగు అద్దములును గల „లారెన్సు & మేయో” కంపెనీ వారి “Amulet” | „ | 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—రత్నత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు. నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్య సమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.

ఎగ్మోర్, మదరాసు.

## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

32. రక్తశుద్ధి—మానవ శరీరమునకు నెత్తురు ఆవశ్యకమను సంగతి నెల్లరు విశదమేగదా రక్తము చెడిన యెడల అన్నిరోగములను బుట్టును బుట్టును. అనగా నోటిపూత, కండ్లకలక, ముక్కులో పురుగులు, కురుపులు, రణములు, పాండువ, సవాయి, తలనొప్పి, అజీర్ణము, చర్మమెండుట, కండ్లలో పొడ, నంజు, కుష్టు, తామర, శరీర దుర్గంధము. అరుచి ఇత్యాది రోగములకు గుణమైన ఔషధము. విషయములను తీసివేయును, బలమును సౌందర్యమును ఇచ్చును. ఇరువది రోజులు వాడతగినంత డబ్బి 1 కి 2 రూపాయలు, వి. పి. ఒకటి మొదలు రెండు వరకు 8 అణాలు ప్రత్యేకము.

33. సిద్ధ మకరధ్వజము:—హిందూ వైద్య శాస్త్రమందు గొప్ప విలువగల యౌషధము. అన్నివిధములగు జ్వరములకు, అజీర్ణములకు, వాత నొప్పులకు, క్షయదగ్గులకు మిగుల యుపయోగకరమైనది, దీని వాడుక చేసిన నూరు సంవత్సరములయినను మగతనము పోదు. తులం 1 కి 80 రూపాయలు. ఒక వారపు మందుకు 3 రూపాయలు, వి. పి. చార్జి ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును, ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పలకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫెర్రిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాృసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

## జీవామృతము.

రక్తమును వృద్ధిజేయును. మేహవాత నొప్పులను బోగొట్టును. అన్నివిధములగు బలహీనములను అణచును. పాండురోగులకు మంచిది. గుండెదడను నివారణజేయును. గర్భకారకములను దహించును. బాలురకు గర్భిణీలకు సత్తువను. చనుబాలను వృద్ధిపరచును. మూర్ఛలకు మంచిది. మెదడుకు బలమును గలుగ జేయును. నరములకు శక్తిని హెచ్చించును, విద్యార్థులకు ప్రాణమిత్రము. ప్రాణ శక్తిని హెచ్చించును. క్షయరోగులకు మిగుల మంచిది. కాసరోగులకు అమృతము. గుండెకాయకు మిక్కిలి బలము నిచ్చును, ఊపిరి తిత్తులకు అధికబలము జేయును. ఉబ్బసరోగులకు మిగుల హితము.

వెల బుడ్డి 1-కి రూ 3-4-0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.
పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్పన్ వీధి, జి. టి. మదరాసు.



**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. *Rs.* *As.*

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.

ఉ: శాస్త్రానుసారము ఆహార వ్యవహారములను నడపుట యుచితము. కనుక ప్రచలితములై యున్న శాస్త్రములలో దేనిని అనుసరింపక తన యిచ్ఛానుసారముగ ఆహార వ్యవహారముల నడపుకొను వాడు స్వేచ్ఛాచారి యనబడును. స్వేచ్ఛాచారి యగుట యుక్తి శాస్త్రముల రెండింటికిని విరుద్ధము. శాస్త్రములందు స్వేచ్ఛాచారము నిషేధించు ప్రయోగములు మెండుగ గలవు. యుక్తిని బట్టి చూతము. ఒక ప్రత్యేక వ్యక్తి ఏ శాస్త్రమును ఏ నియమమును అనుసరింపక ఆహార వ్యవహారముల తన యిచ్ఛానుసారము వర్తించు నెడల, కొలది కాలముననె లోక నిర్వహణము అసాధ్యమగును. ఏలనన, వాని వల్ల ఖాద్యాఖాద్యములు, కర్తవ్యాకర్తవ్యములు, గమ్యాగమ్యములు, మొదలగు వానిని గూర్చి యే నియమములు గానరావు. ఆతనికి తన యిచ్ఛ ననుసరించి చేయబడు కార్యము నిర్దోషమయినది. అందరకు ఇచ్ఛ ఒక విధముగా నుండదు. కాబట్టి అన్యోన్య విరుద్ధములయిన ఆ ప్రభిన్నములగు యిచ్ఛలను తీర్చుటలో, సర్వదా కలహము సంభవించును. మరల మరల ఇట్టి కలహములు సంభవించు నెడల శీఘ్రముగనె లోక వినాశము కలుగును. వాస్తవమునకు విద్యాపరమార్థ చింతనముల చేయక యెల్లప్పుడు ఆహార పదార్థముల యొక్క యుత్తమాధమతల విచారించుటలో తమ కాలమంతయు వ్యర్థపుచ్చుట యనుచితము. ఆహార పదార్థ మెట్టిదైనను కొలది కాలములో కేవల అశుద్ధ పదార్థముగ మారును. ఈ యశుద్ధ పదార్థము తిరిగి వేరు వేరు స్థలముల ఆహారసస్యములను కలిగించును. కాబట్టి ఉదరమును పరిశుద్ధము చేయుట కన్న మనస్సును పవిత్రము చేసి కొనుటయె జ్ఞాననిష్ఠులకు అవశ్య కర్తవ్యము.

**11** ప్ర: ఈ యుపాసనకు దిక్కాల దేశములను గూర్చి ప్రత్యేక నియమములు గలవా?

ఉ: ఉత్తమ ప్రదేశము ఉపాసనకు ప్రశస్తము. కాని అది యంత విధాయకము గాదు. అనగా ఏ ప్రదేశము, ఏ దిక్కు, ఏ కాలము, నీ మనస్సునకు స్థైర్యమును గూర్చునో ఆ ప్రదేశము, ఆ దిక్కు, ఆ కాలము, ఉపాసన సలుపుటకు మిగుల తగినవి.

**12** ప్ర: ఈ యుపాసన యొక్క యుపదేశము పొందుటకు ఎవ డర్హుడు?

ఉ: దీని యుపదేశమున కందరు నర్హులె. కాని వారి వారికి గల చిత్తశుద్ధి ననుసరించి శ్రద్ధ కలిగి కృతార్థులగుట సంభవించును.

---

# రామమోహనుడు.

సీ. ఎవని దృష్టికి ముందు నీజగం బెల్లను
అణువుకంటెను గూడ నల్ప మన్న
నెవని కాంతికి ముందు రవిమండలం బొక్క
యింద్రగోపము కంటె హీన మన్న
నెవని కీర్తికి ముందు నిందు బింబము చిన్న
వెలిపూస కంటెను వెలితి యన్న
నే దయా జలధికి నెల్లసముద్రమ్ము
నీటితుంపర కంటె నీచ మన్న
విగ్రహము దెల్ప నేర్చునే విశ్వ విభుని
భవ్యగుణ మొక్క యింతేని భ్రాతృలార!
స్వామి యొసఁగిన మతి వ్యర్థ పఱతు రేల
యనుచు బోధించు రామమోహనుఁడు ఘనుఁడు.

సీ. హజరు నాజరై యలరెడు "నల్లాను"
నొకమధ్యవర్తి తా నుండవలెనె
కాలమ్ము దేశమ్ము కడలేక యుండఁగా
నాథుఁడు పైగంబరనుట తగునె
మంచివారిని గూడ మర్యాద లేకుండ
నరె! కాఫరని పిల్వ న్యాయ మగునె
నోట "రహీ" మను మాటఁ జెప్పుచు హింస
చేతులారంగను జేయ నగునె
అమ్మహమ్మదుఁ బోలిన యచలభక్తి
గలిగి సన్మార్గపరులై క్రాలకుండ
నుత్తమాటలఁ జెప్పుట యోగ్య మగునె
యనుచు బోధించు రామమోహనుఁడు ఘనుఁడు.

సీ. ఈశ్వరునకుఁ బుత్రులెల్లర మై యుండ
"నేను" వొక్కఁడె పుత్రుఁ డెట్లు అనును
శిలువపై మరణంబుఁ జెందిన మాత్రాన
మన పాపముల నెట్లు మాపఁ గలఁడు
అతని నమ్మకయున్న నమలవర్తన మున్న
నీశ్వరుఁ డరసి రక్షింపఁ డెట్లు
అల్పపాపమునకు నంతమ్ము లేనట్టి
నరక వేదన గల్గ న్యాయ మెట్లు
పుత్రపితృ విమలాత్మలు మూఁడుగూడ
దేవుఁ డగు టెట్లు లొక్కఁడే దేవుఁ డుండ
భక్తిలోఁ గ్రీస్తుఁ బోలుఁడు ముక్తి గల్గు
ననుచు బోధించు రామమోహనుఁడు ఘనుఁడు.

ఆ. సోమనాథరావు.

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, సెప్టెంబరు, ౨౮, ౧౯౨౯.

విజ్ఞప్తి:—ధర్మసాధనికి చందాదారులుగ నుండగలరని తమకు తోచిన వారి విలాసముల తెలుప పత్రికాభిమానులెల్లరు ప్రార్థితులు. ధ. సం.

## రామమోహన సందేశము.

—:o($)o:—

ఈ నెల (సెప్టెంబరు) ౨౭ వ తేది రాజర్షి రామమోహనుని వర్థంతి దినము. అతడు ౧౭౭౪ వ సం॥న జన్మించి ౧౮౧౪ సం॥ మొదలు మృతినొందు పర్యంతము అనగా ౧౮౩౩ సం॥ వరకు ఏక దీక్షగా సత్య ప్రచారము సలిపి స్వదేశాభివృద్ధికి, లోక కల్యాణమునకు తోడ్పడిన మహా పురుషుడు; భారతీయుల ప్రకృత సమస్యలన్నియు పర్యాలోచించి పరిష్కరించి మార్గ ప్రదర్శకుడయిన నవభారత పితామహుడు; సమస్త ముఖ్య మతములయొక్క మూల గ్రంథముల నామూలాగ్రముగ పఠించి వాని సారాంశ మొకటియె యని గ్రహించి వాని నెల్ల సమన్వయ పరచిన ఋషి సత్తముడు, ఏ దేశమున కాదేశము, ఏ ఖండమున కాఖండము, ప్రత్యేక స్వార్థచింతలతో నిరంతర కలహముల కాలము పుచ్చుచుండ విశ్వజనీన ప్రేమ వైపునకు సర్వ మానవుల దృష్టిని మరలించిన లోకమిత్రుడు. ఆ మహాత్ముని వర్థంతి జరపి యాతని సందేశము స్మరించుట భారతీయులకు ముఖ్య కర్తవ్యము.

రామమోహనుని సందేశమును తెలిసికొనుటకు పూర్వము అతని జీవిత విశేషత్వమును గూర్చి యించుక విచారించుట యావశ్యకము. జీవిత రహస్యమె సందేశ రూపమున వ్యక్తమగును. రామమోహనుడు రాజ్యాంగ సంస్కర్త, సంఘసంస్కర్త; అనేక సంస్కారముల కొరకు పోరాడెను. ప్రపంచజీవనము సుఖవంతముగను, స్వేచ్ఛాయుతముగను జేయుటకు పెక్కు విధముల పోరు సలిపెను. స్థూలముగ జూచువారు, ప్రపంచవ్యవహారములను సరిచేయుటయె ఆతని యుద్దేశమంతయు నని, యభిప్రాయ పడవచ్చును. ప్రపంచమునకు సంబంధింపని మాటలు ఆతని యుపదేశముల నెచ్చటను గానరావు. వాస్తవముగ ఆతని ప్రయత్నము ప్రపంచ జీవనమును పరిశుద్ధము గావించుటకు, ఉన్నత పరచుటకు వినియోగపడెను. నరబలులు, శిశుహత్యలు, సహగమనము, మున్నగు సాంఘిక దురాచారములను మాన్పుటయు, రాజకీయ సంస్కరణములకై తీవ్రాందోళనము జరపుటయు, మత విషయిక కృషికంటె నెక్కువ స్తోత్రమునకు పాత్రమైయుండుటచే, రామమోహనుడు ధర్మసాధకుడని జనులు ఇప్పుడు సామాన్యముగ గుర్తించుటకె వీలుగాకుండుట నిజము. కాని ఆతడు మహా ధర్మసాధకుడు, బ్రహ్మోపాసనను అనుదినము అభ్యసించుచు ఆ పవిత్రానుష్ఠానమును భరతవర్షమున మరల ప్రతిష్ఠించుటకు పూనిన మతోద్ధారకుడు. మత గ్రంథముల పరిశోధన, మతవిషయిక చర్చలు, ఆతని జీవితములో విశేష భాగము ఆక్రమించు కొనెనని యాతని చరిత్రము చదువు వారెల్లరకు తేట తెల్లము కాగలదు. అంతియ కాదు. ఆతడు లౌకిక వృత్తియందు మొదట కొంత జీవితము గడపినను, అప్పుడు సహితము సాధు సాంగత్యమునందె నిరతుడై యుండువాడు. జీవితాంత్య భాగమున ఆతడు పూర్తిగ లౌకికవృత్తి విసర్జించి ధర్మచింతన యందె నియుక్తుడయ్యెను. ఆ సమయమున లౌకికాధికారుల నాశ్రయించుట యనుచితమని తలంచి పూర్తిగ మానెను. లార్డు విలియమ్ బెంటింగుని ఆహ్వానమునకు అతడొసగిన ప్రత్యుత్తరమె అందునకు ప్రబలసాక్ష్యము. తనకు రంగ్పురమున పరిచితుడై గౌరవ భాజనుడైన హరిహరానందతీర్థస్వామి కాశీ నగరమున స్థిరనివాస మేర్పరకొనియుండ తాను కలకత్తాలో నున్నతరి ఆ సాధుశ్రేష్ఠుని సాంగత్య భాగ్యము బడయుటకై తపించి వ్యాజ్యెమిషను రప్పించిన విషయము రా

మమోహనుని సాధు సాంగత్యాభిలాషను వెల్లడి చా టుచున్నది. వీథులందు తిరుగు నప్పుడు గూడ నడుచు నడుమ కన్నుల మూసికొనుచు హృదయము నీశ్వరాయత్తము చేయుచుండెడి వాడట. ఈశ్వర ధ్యానము ఆతని జీవిత వ్యాపారము. లౌకికాధికారము ధర్మబలము ముందర కడు హీనమని ఆతని విశ్వాసము. ప్రపంచ సౌఖ్యము గాక ఆధ్యాత్మికానందమె యాతని లక్ష్యము.

ఇప్పుడు ఆతని సందేశ విచారణమునకు వత్తము. అందు ముఖ్యముగ రెండంశములు గలవు. మొదటిది ప్రపంచము ధర్మసాధనకు అర్హక్షేత్రమనునది. ప్రపంచసంబంధము లన్నియు విడిచి, విరాగముతో జీవితముగడపుటయందు ధర్మము గలదను భావము మన దేశమున వ్యాపించియున్నది. ఏకాంతోపాసనను మన దేశ సాధకులు అద్భుతముగ నభ్యసించి తమ సిద్ధోపాసనా ఫలములను ప్రపంచ వినియోగమునకై యర్పించిరి; లోక శ్రేయమునకై తమ మహచ్ఛక్తుల ధారపోసిరి. అరణ్యవాసము ప్రపంచ విధులను విడుచుటకు గాక నిర్వర్తించుటలో నెక్కుడు సమర్థత బడయుటకే వారు సలిపిరని యెఱుంగక, ప్రపంచము మిథ్య, సర్వము త్యజించుట శ్రేష్ఠము, అని చెప్పుచు నొక విపరీత సన్యాస ధర్మము బోధించు సాంప్రదాయము మన దేశమున ప్రబలెను. ప్రపంచము నతిక్రమించి జీవించుచు ప్రపంచ విధుల నెరవేర్చుట రామమోహనునకు స్వానుభవ సిద్ధము. ప్రపంచమునకు ధర్మమునకు వైరుధ్య మొంతమాత్రము లేదనియు, ధర్మబుద్ధితో లోకయాత్ర నిర్వహించుట విధాయకమనియు ఆతడు బోధించెను. ఇక రెండవ యంశము, జాతీయ జీవనము ఈశ్వరోపాసన మూలముననే జనించి పెంపొంద గలదనునది. అంగాంగీ సంబంధముతో దేశములోని వారెల్లరు నొక్కటియై యున్నప్పుడే వారొక జాతివారనియు వారిలో జాతీయ జీవనము కలదనియు చెప్పవలసి యుండును. ఐహిక ప్రయోజనము కొఱకు నొక్కటిగా జేయవచ్చును గాని యా ప్రయోజనముననే గర్భితమయి యున్న ప్రేమ తత్త్వమును వెల్లడించి యన్యోన్య సంబంధము దృఢపరచుటకు బ్రహ్మోపాసనయె సాధనము. జీవము నిచ్చుటకు, ఆత్మల వికసింప జేయుటకు, గభీరమగు ఆత్మీయ బాంధవ్య మొనగూర్చుటకు, పరమేశ్వరుని కొక్కనికె సాధ్యము. వేర్వేరు ఇనుప ముక్కలు దగ్గరగ నుంచి యెన్ని సమ్మెటపెట్లచే నయినను నేకము చేయజాలము. వాని నన్నిటిని మూసలో వైచి యగ్నియందు దిదితిమేని చక్కగ కరిగి అన్నియు ఒక ముద్ద యగును. ఈశ్వర సాన్నిధ్యమున చేత యాతని ప్రేమాగ్ని యందు మన కఠిన హృదయములను పడవేసినచో మనము గాఢానురాగముతో నొక్కటి కాగలము. జగత్తునకంతకు పితయగు న పరమేశ్వరుని సన్నిధి జేరినగాని, మనకు విశ్వమానవకోటితో గల సంబంధము కూడ తెలిసికొనుటకు, సంకుచితత్వము పూర్ణముగ త్యజించి యుదార స్వభావుల మగుటకు, మన దేశముయొక్కయె గాక మానవ ప్రపంచము యొక్కయు అభ్యున్నతికి పాటుపడుటకు, శక్తిని బడయజాలము. యథార్థమగు జాతీయ జీవనము బ్రహ్మోపాసన మూలముననే కలుగునని రామమోహను డుపదేశించెను.

పరుల స్వార్థముకొఱకు మనము బలిగావలెనని గాంధి మహాత్ముడు నేడు బోధించుచున్నాడు. ఇది నామాన్యులకు సాధ్యమా? విశ్వజనీన జీవనము, సర్వమానవుల యేకత్వము హృద్గతము చేసికొనిన ధర్మపరాయణులె గాంధి మహాత్ముని యాదేశము పాలింప గలరు. ౨౭ వ తేదిన రామమోహనుని స్మరించిన తరువాత ౨ వ తేదిన గాంధి మహాత్ముని జయంతి జరుపు భాగ్యము కూడ కలుగనున్నది. రామమోహన ఋషినుండి ఆదర్శమును, గాంధి మహాత్ముని నుండి ప్రకృత కర్తవ్యమును గ్రహించి ధన్యుల మయ్యెదము గాక!

---

ప్రశంసనీయమైన వివాహము:—

ఒక విలేఖకుడు పంపిన ఈక్రింది వృత్తాంతము సంతోషముతో ప్రచురించుచున్నాము:—

ఈ నెల ౧౪ వ తేది గురువారము నాడు మా గుంటూరు పురమునందు ఒక ప్రశంసనీయమగు వివాహము జరిగినదని తెలియజేయుటకు సంతోషించుచున్నాను. వధువు శ్రీ చోడవరపు జగన్నాథరావు గారి కొమార్తె. జగన్నాథరావు గారు బందరు నోబిలు కళాశాలలో ఉపాధ్యాయులు. వితంతువును వివాహమాడి సంఘ సంస్కరణ బీజముల మచిలీపట్టణమున నాటిన సాహసికులు. వరుడు కోటంరాజు రామారావు బి. ఏ గారు. కరాచీ నగరమునందలి "సింధు అబ్జర్వరు" అను దినపత్రికా ప్రధాన సంపాదకులగు కోటంరాజు పున్నయ్య గారి ద్వితీయ సోదరులు. రామారావు గారు గూడ ఈ అబ్జర్వరు పత్రికయందే సహాయ సంపాదకులుగా పనిచేయబోవుచున్నారు. ఇంతకుమున్ను మ్యాంచెస్టరు, లీడరు, అడ్వొకేటు ఆఫ్ ఇండియా అను దిన పత్రికలందు సహాయ సంపాదకులుగా నుండి దినపత్రికా నిర్వాహణమునందు గొంత అనుభవమును గాంచియున్నారు. సంస్కరణ శకటము మందమందముగా సాగుచున్న యీదినములలో నిచ్చినవారి సాహసము మిక్కిలి ప్రశంసనీయమనుటకు సందేహము లేదు. యువజనులీ యువకుని మార్గము ననుసరించి యువతీ వివాహ సదాచారమును హిందూ సంఘమున వర్ధిల్లజేయుదురు గాక! దయామయుడగు భగవంతుడు వధూవరులకు చిరాయురారోగ్య భాగ్యముల నొసంగి ఆశీర్వదించును గాక!

---

# ఆది హిందూ మహాజన సభ.

—:౦:—

## (దక్షిణ) హైదాబాదు.

హిందూదేశ పూర్వ నివాసులగు (సనాతన హిందువులగు) నా స్వజాతీయులారా? మేల్కొనుడు.

సర్వభ్రాతృత్వము ప్రధానముగా జూప యవతరించిన శ్రీ మహమ్మదు పైగంబరుగారి "దీన ఇస్లామ్" మతానుయాయులు రక్షకులు, పోషకులు, దయాళురగు శ్రీ, శ్రీ, శ్రీ, నైజాం రాజరాజేశ్వరుని రాష్ట్రములో పుట్టిపెరిగిన మన పూర్వజులు నిష్కల్మషమైన సేవ (రాజసేవ, ప్రజాసేవ) జేసి సన్మానము నొంది భూములు యినాముగా సంపాదించి సేద్యము, చేతిపనులు, నేతపనులు, సైన్యములలో ఉద్యోగములు చేసియు మానముగా జీవించెడు వారలు. అయినను వారి సంతానులమగు మనము నేడు యితర జాతుల యభివృద్ధినైన గాంచక కూపస్థ మండూకముల వలె కుళ్ళుచు కృశించుచున్నారము.

ఈ ౨౦ వ, శతాబ్దమున నైన జాగ్రతపడకున్నచో రాబోవు మన సంతానము యెడల ఘోరపాపము చేసినవారలమగుదుము. న్యాయాధీశులగు శ్రీ బ్రిటిషు చక్రవర్తులవారి అధికారులు మన కష్టనిష్ఠురముల మూలము కనుగొని తత్ నివారణార్థమై, శాసన నిర్మాణ సభలు (Legislative Council) మునిసిపల్ సభలు మొదలగు సభలలో ప్రత్యేక ప్రాతినిధ్యము నిచ్చి మన జన్మహక్కులు కాపాడుటకు యేర్పాట్లు చేసియున్నారు. అదే ప్రకారముగ మహోన్నత వహించిన మన శ్రీనిజాం సర్కారువారు కూడ మన హక్కులు కాపాడవలయునని యిటీవల ఒక "ఫర్మాన్" జారీచేసియున్నారు.

కావున యిట్టి సమయమున మన కష్టములు తెలుపుకొనుటకు ప్రయత్నించక పోయినచో మనమే మన కాళ్లపై గొడ్డలిని వేసుకొనిన వారలమగుదుము. మనలో విద్యావంతులు, ధనవంతులు విశేషముగ లేకపోయినను ఉన్నవారైనను ప్రయత్నించక, తినుటకు అన్నము, కట్టుటకు బట్టలేక, యితరుల తిరస్కారములతోను, చీవాట్లతోను, పీడింపబడుచు తలయెత్త లేకయున్న మన స్వజాతీయుల అవస్థజూచుచు నూరకున్న పక్షమున ఈశ్వరేచ్ఛకు విరుద్ధముగా నడచుకొని ఆత్మఘాతమొనరించుకొనిన వారలమగుదుము. కావున ఈ కాలము ననుసరించి, మన మీజాతిలో పుట్టుటకు భగవత్సంకల్పమే మనగా యుగములనుండి అణచబడియున్న, మన ఆరుకోట్ల దీనజనులగు "ఆది హిందూజాతి" సేవజేసి తరించుటయును, మానవసేవయే దేశసేవ, దేశసేవయే ఈశ్వరసేవయను తత్వము గ్రహించి జన్మకృతార్థత చేసుకొనుటయును నైయున్నదని సూచించుచు, రాబోవు ౧౯౨౧ సం॥ డిశంబరు మాసమున రసిడెన్సిబజారు మార్కెటువద్దనున్న "ప్రేమధియేటరు" లో మహాసభ (కాన్ఫరెన్సు) జరుపబడును. హైదాబాదు రాజ్యపు పదునారు జిల్లాలలోనుండియు, బొంబాయి, పూనా, బెల్గామ్, అమ్రావతి, అహమదాబాదు, నాగపూర్, మదాసు, మచిలీబందరు, ఏలూరు, రాజమండ్రి మొదలగు ఆంధ్రజిల్లాలలోని యితర ప్రాంతములనుండియు, మన జాతీయ ప్రతినిధులు వచ్చుటకు యేర్పాట్లు గావించుచున్నారము.

ఆసభలో సర్కారువారితోను, దేశీయులతోడను, మన యభివృద్ధికొరకు మనవిచేయబడును. "ఆర్థిక" (మనవారు సుఖజీవనము గడుపుటకు ధనము సంపాదించు మార్గము లాలోచించుట) "నైతిక" (స్త్రీ పురుషాదులను నీతియుక్తముగా ప్రవర్తింపజేసి జాతిని నిష్కళంకముగా జేయుటకు ప్రయత్నించుట) "విద్యా" (బాల, బాలికలకు బలత్కార ఉచితవిద్య నేర్పించుటకు కృషి సలుపుట) విషయమై తీర్మానములు గావింపబడును, కావున హైదాబాదు, సికిందాబాదు, బొల్లారంలో నుండు స్వకుల సద్గృహస్థులు, గురువులు, కులనాయకులు, యువకులు, అందరి మేలు కొరకు చేయబోవు యీఘనకార్యములో, ధనవంతులు ధనముతోను, బుద్ధిమంతులు బుద్ధితోడను, బలవంతులు బలము (సేవ) తోను తోడ్పడి సభను జయప్రదముగా జరుపుటకు ప్రార్థించుచున్నారము.

N. B. బెల్గామ్ నివాసులగు, ఆది హిందూ కులరత్నములగు శ్రీ రావుసాహెబ్ టి. జె. పాపన్నగారు సభాధిపత్యము వహించుటకు దయతో నంగీకరించియున్నారు.

### కార్యాలోచన సభ్యులు.

శ్రీమాన్ వల్లాటి శేషయ్యగారు, కంట్రాక్టరు మొదలగువారు.

### విజ్ఞాపన.

ఈసభకు ఇతర గ్రామముల నుండి వచ్చిన ప్రతినిధులకు భోజన వసతులకొరకును, సభ జరుపుటకు కావలసిన యితరఖర్చుల నిమిత్తమును, కొంత ద్రవ్యము అవసరమై యున్నది. కావున భారతపుత్రులగు ప్రతి మహాశయునితో మనవి చేయడమేమనగా!

యీఘనకార్యమునకు తోడ్పడుటకై దానకర్ణులు దీనజన జాత్యుద్ధారణ సత్కార్యమునకు శక్త్యానుసారముగ ధనసహాయము చేయుదురని వినయముతో ప్రార్థించుచున్నారము.

### కార్యనిర్వాహకులు.

౧. వల్లాటి శేషయ్య, కంట్రాక్టరు.
౨. గోకులపాటి నాగేషమయ్య, సుబేదార్.
3. గడ్డము డాకయ్య పంతులు.
౪. ప్రతాప లక్ష్మినారాయణ, విద్యార్థి.
౫. మా. వెం. భాగ్యరెడ్డి, జాతీయ సేవకుడు.

### గమనింపుడు!

అన్య ప్రాంతముల నుండి, యీసభకు వచ్చు మహాశయులు తమ రాకను ౧౫ రోజులకు ముందుగనే తెలుపవలయును.

ఆప్రకారము తెలిపినచో, భోజనవసతుల యేర్పాట్లు చేయబడును.

ఇట్లు కార్యదర్శి,
ఆది హిందూ సేవాసమితి.